TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 51 | గురువారం 18 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



2 లో..

## ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం
# నామోషీ అనే ఆలోచన పోవాలి

- ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తా
- కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్
- ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించాం
- విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు
- అందరి అపోహలు తొలగించేందుకే టీపీఎస్‌లు ఏర్పాటు
- విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్
- అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు.**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే టీపీఎస్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు.



## ఫిరాయింపు గ్రూపులను గుర్తించొద్దు.. ఓం బిర్లాకు ఉద్ధవ్ శివసేన లేఖ

పార్టీ ఎంపీల ఫిరాయింపులను అడ్డుకునేందుకు శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) లాంఛనంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు బుధవారంనాడు లేఖ రాసింది. పార్లమెంటులో శివసేన యూబీటీ మాత్రమే అధికారిక గుర్తింపు కలిగిన పార్టీ అని ఆ లేఖలో తెలియజేసింది. పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఆదేశాల మేరకు స్పీకర్ ఓం బిర్లాకు అధికారికంగా సమాచారం ఇచ్చినట్టు పార్టీ ఎంపీ, పార్లమెంటరీ నేత అరవింద్ సావంత్ తెలిపారు.

2

## భారత్‌కు షాకిచ్చిన అమెరికా.. మ్యాప్
# మార్చేసి.. ఇండో పేరు తొలగించి..



2

ఫ్రాన్స్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య ద్వైపాక్షిక భేటీ జరుగుతున్న సమయంలో చోటు చేసుకున్న ఓ కీలక పరిణామం ఇరు దేశాల మధ్య సమస్యలను సృష్టించేలా కనిపిస్తోంది. అమెరికా తన కీలక సైనిక కమాండ్ అయిన 'యూఎస్ ఇండో–పసిఫిక్ కమాండ్' పేరును మార్చింది. 'ఇండో'ను తొలగించి 'యునైటెడ్ స్టేట్స్ పసిఫిక్ కమాండ్' అని నామకరణం చేసిందిఈ సైనిక కమాండ్ ఎక్కడెక్కడ పని చేస్తుందో తెలుపుతూ తమ వెబ్‌సైట్‌లో అమెరికా రక్షణ శాఖ ఓ మ్యాప్‌ను ఉంచింది. ఆ మ్యాప్‌లో 'పాక్ ఆక్రమిత కశ్మీర్'ను పాకిస్థాన్‌లో భాగంగా చూపించింది.



2

## చీలిక దిశగా సమాజ్‌వాదీ పార్టీ.. బాంబు పేల్చిన యూపీ మంత్రి

పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలో రాజకీయ పునరేకీకరణలు, ఫిరాయింపుల పర్వంపై చర్చ జరుగుతున్న తరుణంలో ఉత్తరప్రదేశ్ మంత్రి, సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ చీఫ్ ఓం ప్రకాష్ రాజ్‌భర్ బాంబు పేల్చారు. యూపీలోని సమాజ్‌వాదీ పార్టీ త్వరలో చీలిపోనుందని చెప్పారు.

## తెలంగాణలో సంక్షేమం లేదు.. ఎక్కడ చూసినా
# కూల్చివేతలే: కేటీఆర్

2







2

## టెలిగ్రామ్ పిటిషన్‌పై అత్యవసర విచారణకు అంగీకరించిన ఢిల్లీ హైకోర్టు!

## 'సర్' ప్రక్రియలో ముస్లింల
# ఓట్లే టార్గెట్ చేస్తారు..

2



'సర్' ప్రక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

## స్కాం జరిగిందని
# ఎలా అంటారు?

2



**తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ.2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు.**

సంక్షేమ శాఖల్లో మొత్తం టెండర్ల విలువే రూ.2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఎలా అంటారు? అని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న శాఖలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

2 లో..



## ఇందిరమ్మ ఇండ్లపై కాంగ్రెస్ సర్కార్ డబ్బా కొట్టుకుంటోంది: హరీష్ రావు

# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలి

ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తా

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్

ఆరుట్ల పాఠశాలను

పైలట్ ప్రాజెక్టుగా నిర్మించాం

విద్యాశాఖపై ప్రభుత్వం

రూ.27 వేల కోట్లు ఖర్చు

అందరి అపోహలు తొలగించేందుకే టీపీఎస్‌లు ఏర్పాటు

విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే

విద్యా కమిషన్

అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రంగారెడ్డి, అన్వేషనేత్రం ప్రతినిధి



ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే టీపీఎస్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగిపోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఫిరాయింపు గ్రూపులను గుర్తించొద్దు.. ఓం బిర్లాకు ఉద్ధవ్ శివసేన లేఖ

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

పార్టీ ఎంపీల ఫిరాయింపులను అడ్డుకునేందుకు శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) లాంఛనంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు బుధవారంనాడు లేఖ రాసింది. పార్లమెంటులో శివసేన యూబీటీ మాత్రమే అధికారిక గుర్తింపు కలిగిన పార్టీ అని ఆ లేఖలో తెలియజేసింది. పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఆదేశాల మేరకు స్పీకర్ ఓం బిర్లాకు అధికారికంగా సమాచారం ఇచ్చినట్టు పార్టీ ఎంపీ, పార్లమెంటరీ నేత అరవింద్ సావంత్ తెలిపారు. శివసేన యూబీటీతో అనుబంధం కలిగిన ఏ చీలక వర్గానికి కానీ, తిరుగుబాటు వర్గం లేదా స్వతంత్ర గ్రూపునకు ఎలాంటి గుర్తింపు, హోదా, సౌకర్యం, ప్రత్యేక హక్కులు, గుర్తింపు ఇవ్వరాదని ఆ లేఖలో స్పీకర్‌ను కోరినట్టు చెప్పారు.ప్రత్యేక హోదా కోరుతూ ఎవరైనా స్పీకర్‌ను ఆశ్రయిస్తే ముందుగా శివసేన (యూబీటీ) వాదన వినకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోరాదని ఆ లేఖలో అరవింద్ సావంత్ కోరారు. పార్టీ ఫిరాయింపు నిబంధలను తెలియజేసే రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ కింద లీగల్ రెమెడీ పొందే హక్కు తమకు ఉంటుందని అన్నారు. ఉద్ధవ్ ఠాక్రే పార్టీకి చెందిన తొమ్మిది మంది ఎంపీల్లో ఏడుగురు పార్టీ ఫిరాయింపులకు పాల్పడే అవకాశం ఉందనే ఊహాగానాల నేపథ్యంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది.

### ఢిల్లీకి చేరుకుంటున్న రెబల్స్

'ఆపరేషన్ టైగర్' పేరుతో ఫిరాయింపుల పర్వం నడుస్తోందని, ఇందులో భాగంగా ఏడుగురు శివసేన యూబీటీ ఎంపీలు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుమారుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే నివాసంలో బుధవారంనాడు కలుసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఇద్దరు ఎంపీలు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. మరో నలుగురు ఈరోజు ఢిల్లీకి చేరుకుంటారని తెలుస్తోంది. స్పీకర్ ఓం బిర్లాను కలుసుకునే ముందు వీరంతా శ్రీకాంత్ షిండే నివాసంలో సమావేశమయ్యే అవకాశం ఉంది.

## టెలిగ్రామ్ పిటిషన్‌పై అత్యవసర విచారణకు అంగీకరించిన ఢిల్లీ హైకోర్టు!

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రముఖ సోషల్ మీడియా మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్' భారత ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టు మెట్లెక్కింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 'నీట్' పరీక్షల లీకేజీ వ్యవహారాలు, అవకతవకల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం టెలిగ్రామ్ యాప్‌పై తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ టెలిగ్రామ్ సంస్థ ఢిల్లీ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది.కేంద్రం తీసుకున్న ఈ ఆకస్మిక నిర్ణయం వల్ల భారతదేశంలోని కోట్లాది మంది వినియోగదారులతో పాటు తమ వ్యాపార ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని టెలిగ్రామ్ యాజమాన్యం తమ పిటిషన్‌లో పేర్కొంది. ఈ నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని కోరుతూ అత్యవసరంగా విచారించాలని కోర్టును అభ్యర్థించింది. టెలిగ్రామ్ సంస్థ అభ్యర్థనను పరిశీలించిన ఢిల్లీ హైకోర్టు, ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరిపేందుకు అంగీకరించింది.వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ ఎగ్జామ్ ప్రశ్నాపత్రాల లీకేజీ, సమాధానాల కీ (ూఅంషవతీ ఖవవం)ల సర్క్యులేషన్ వంటివి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానళ్ల ద్వారానే పెద్ద ఎత్తున సాగాయనే ఆరోపణలు వచ్చాయి. దర్యాప్తు సంస్థల నివేదికలు, అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, తదుపరి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ఐటీ శాఖ ఈ తాత్కాలిక నిషేధాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది.గత కొన్ని రోజులుగా ప్రశ్నపత్రాల లీకేజీ ముఠాలు, అక్రమార్కులు విద్యార్థులను ఆకర్షించడానికి, రహస్య సమాచారాన్ని చేరవేయడానికి ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ కలిగిన టెలిగ్రామ్‌ను వేదికగా చేసుకుంటున్నారనే ఫిర్యాదులు పెరిగాయి. ఈ నేపథ్యంలో కోర్టు విచారణలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వాదనలు వినిపిస్తుంది. ఢిల్లీ హైకోర్టు టెలిగ్రామ్‌కు ఊరటనిస్తుందా లేదా అనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.

## భారత్‌కు షాకిచ్చిన అమెరికా.. మ్యాప్ మార్చేసి.. ఇండో పేరు తొలగించి..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఫ్రాన్స్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య ద్వైపాక్షిక భేటీ జరుగుతున్న సమయంలో చోటు చేసుకున్న ఓ కీలక పరిణామం ఇరు దేశాల మధ్య సమస్యలను సృష్టించేలా కనిపిస్తోంది. అమెరికా తన కీలక సైనిక కమాండ్ అయిన 'యూఎస్ ఇండో-పసిఫిక్ కమాండ్' పేరును మార్చింది. 'ఇండో'ను తొలగించి 'యునైటెడ్ స్టేట్స్ పసిఫిక్ కమాండ్' అని నామకరణం చేసిందిఈ సైనిక కమాండ్ ఎక్కడెక్కడ పని చేస్తుందో తెలుపుతూ తమ వెబ్‌సైట్‌లో అమెరికా రక్షణ శాఖ ఓ మ్యాప్‌ను ఉంచింది. ఆ మ్యాప్‌లో 'పాక్ ఆక్రమిత కశ్మీర్'ను పాకిస్థాన్‌లో భాగంగా చూపించింది. దీంతో వివాదం మరింత ముదిరింది. కాగా, సైనిక కమాండ్ పేరు మార్పు కేవలం చారిత్రక వారసత్వాన్ని పునరుద్ధరించడానికేనని, కమాండ్ బాధ్యతలు, వ్యూహాత్మక లక్ష్యాలు లేదా కార్యకలాపాల్లో ఎలాంటి మార్పు ఉండదని అమెరికా రక్షణ శాఖ స్పష్టం చేసింది, 1947 జనవరి 1న నాటి అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రుమ్యాన్ యూఎస్ పసిఫిక్ కమాండ్‌ను ఏర్పాటు చేశారు అమెరికా వెస్ట్ కోస్ట్ నుంచి భారత పశ్చిమతీరం వరకు గత ఏడు దశాబ్దాలుగా ఈ కమాండ్ సేవలందిస్తోంది. అయితే ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత 2018లో దీని పేరును 'యూఎస్ ఇండో-పసిఫిక్ కమాండ్'గా మార్చారు. ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ అమెరికా యూటర్న్ తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## స్కాం జరిగిందని ఎలా అంటారు?: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్:

తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ.2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. సంక్షేమ శాఖల్లో మొత్తం టెండర్ల విలువే రూ.2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఎలా అంటారు? అని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న శాఖలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, వాటిని నిరూపిస్తే ప్రభుత్వం దేనికైనా సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. బలహీన వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, అలాంటి వర్గాలను మాటలతో కించపరచే ప్రయత్నాలు చేయొద్దని హితవు పలికారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించే లక్ష్యంతోనే ప్రక్రియను తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

## చీలిక దిశగా సమాజ్‌వాదీ పార్టీ.. బాంబు పేల్చిన యూపీ మంత్రి

లక్నో: అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలో రాజకీయ పునరేకీకరణలు, ఫిరాయింపుల పర్వంపై చర్చ జరుగుతున్న తరుణంలో ఉత్తరప్రదేశ్ మంత్రి, సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ (ూఃదీూ) చీఫ్ ఓం ప్రకాష్ రాజ్‌భర్ బాంబు పేల్చారు. యూపీలోని సమాజ్‌వాదీ పార్టీ త్వరలో చీలిపోనుందని చెప్పారు. 'మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్‌ను మరిచిపోండి. సమాజ్‌వాదీ పార్టీ మొత్తం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉంది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలిపారు.'సమాజ్‌వాదీ పార్టీ చీలిపోనుంది. రామ్ గోపాల్ యాదవ్ ఒక లేఖను కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు అందజేశారు. గనుల కుంభకోణం, గోమతి రివర్ ఫ్రంట్ కుంభకోణం వెనుకనున్న సూత్రధారులు ఎవరో యూపీలోని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఉచ్చు బిగుస్తున్న కొద్దీ సమాజ్‌వాదీ పార్టీ ఆందోళనకు గురవుతోంది' అని రాజ్‌భర్ తెలిపారు. ఇక మహారాష్ట్ర, బెంగాల్‌ను మరిచిపోవచ్చని, సమాజ్‌వాదీ పార్టీ మొత్తం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. 2027లో జరుగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార కూటమి, విపక్ష కూటమి తమ వ్యూహాలకు పదును పెడుతున్న తరుణంలో రాజ్‌భర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### సమాజ్‌వాదీ పార్టీ స్పందన

కాగా, తమ పార్టీ త్వరలో చీలిపోనుందంటూ రాజ్‌భర్ చేసిన వ్యాఖ్యలపై సమాజ్‌వాదీ పార్టీ మండిపడింది. తమ పార్టీని చూసి బీజేపీ, భాగస్వామ్య పార్టీలు బెంబేలెత్తుతున్నాయని, రాజకీయ ఉనికి కాపాడుకునేందుకు రాజ్‌భర్ ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ బలాన్ని సమాజ్‌వాద్ పార్టీ సగానికి సగం తగ్గించేసిందని, 2027 అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ నుంచి బీజేపీ తుడిచిపెట్టుకుపోతుందని ఆ పార్టీ ప్రతినిధి సునీల్ సాజన్ అన్నారు. ఎస్‌బీసీపీ నుంచి ఈసారి ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవరని అన్నారు. కేవలం ప్రచారం కోసమే రాజ్‌భర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

### గతంలోనూ రాజ్‌భర్ వివాదాస్పద వ్యాఖ్యలు

సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌ను లక్ష్యంగా చేసుకుని గతంలోనూ రాజ్‌భర్ విమర్శలు చేశారు. అఖిలేష్ యాదవ్ విదేశీ పర్యటనలపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాజ్‌భర్ ఇటీవల విమర్శలు చేశారు. లండన్, పారిస్ పర్యటనలకు బదులు కాశీ, అయోధ్య, మధుర, నైమిశారణ్యం, వింధ్యావాసిని ఆలయం వంటి ప్రదేశాల్లో ఆయన పర్యటించి ఉంటే ఉత్తరప్రదేశ్ పర్యాటకానికి, స్థానిక వ్యాపారులు, దుకాణాలు, రవాణారంగంతో ముడిపడిన ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు.

## 'సర్' ప్రక్రియలో ముస్లింల ఓట్లే టార్గెట్ చేస్తారు..

### మంత్రి అజారుద్దీన్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

'సర్' ప్రక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపించారు. ఈరోజు (బుధవారం) గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు. 'సర్' అంశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరి ఓటుని వాళ్లే కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'సర్'లో తొలగించే ఓట్లతో గెలుపు, ఓటములు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు.

### తెలుగులో మాట్లాడటం ఇబ్బందిగా ఉంటుంది..

తాను ఎప్పుడూ మాట్లాడినా.. నిజాయితీగా మాట్లాడుతానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. తనకు తెలుగు రాయడం, చదవడం వచ్చు అని వివరించారు. తెలుగులో మాట్లాడటం మాత్రం కొంత ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. చిన్నప్పుడు తెలుగులో రాయడం, చదవడం ప్రాక్టీస్ చేసేవాడినని తెలిపారు. తెలుగులో మాట్లాడితే తప్పులు పోతే కొంత ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు. తనకు సులువుగా ఉండే భాషలోనే తాను మాట్లాడుతానని అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అద్భుతమైన పాలన అందిస్తున్నామని వ్యాఖ్యానించారు.

### విద్యారంగంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ..

విద్యారంగంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని మంత్రి ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో పెండింగ్‌లో పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని తమ ప్రభుత్వం చెల్లిస్తోందని స్పష్టం చేశారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చాలామంది పేదలకు సాయపడ్డానని.. పలు సమస్యలు పరిష్కరించానని తెలిపారు. తనకు పబ్లిసిటీపై మోజు లేదని అన్నారు. 200 మందికి పైగా ఆయా సమస్యలు పరిష్కరించాలని తనకు దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించానని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.

## తెలంగాణలో సంక్షేమం లేదు.. ఎక్కడ చూసినా కూల్చివేతలే: కేటీఆర్

ఖమ్మం అన్వేషనేత్రం ప్రతినిధి

ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో పై కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలే అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు.వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కమీషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యూరియా ఇచ్చే పరిస్థితి లేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ చేసిన అప్పు.. కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు ూ×= జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. ను పట్టించుకోక పోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల(జులై) 25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారు.. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాతా మధు, పువ్వాడ అజయ్, కందాల ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై కాంగ్రెస్ సర్కార్ డబ్బా కొట్టుకుంటోంది: హరీష్ రావు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైరయ్యారు. మూసీ సుందరీకరణకు, ఫ్యూచర్ సిటీకి డబ్బులుంటాయి.. ఫీజు రియింబర్స్‌మెంట్‌కి, రైతు బంధుకి డబ్బులు లేవా? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల మీద మాట్లాడితే.. రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రైతు బంధు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. "నా ఎత్తు గురించి నీకేం పని రేవంత్ రెడ్డి?. నువ్వు నన్ను ఎంత తిట్టినా.. ప్రజల తరపున నిన్ను నిలదీస్తూనే ఉంటా.. నీ స్కాములను బయటపెడుతూనే ఉంటా. ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం డబ్బా కొట్టుకుంటోంది. ఇప్పటికీ ఎవరికి ఫైనల్ బిల్లు రాలేదు. గతంలో మా ప్రభుత్వం 3 లక్షల ఇళ్లను ఇచ్చింది" అని హరీష్ రావు అన్నారు.

# అభివృద్ధి పథంలో పాలకుర్తి -- రూ.20 కోట్ల డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన





**జనగామ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం:**

ఈ రోజు దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామం నుండి చిన్న మదూర్, నేలపోగుల, వనపర్తి వరకు రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారితో పాటు జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ గారు, టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ గారు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ డబుల్ రోడ్డు నిర్మాణంతో ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

వరంగల్ జిల్లా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల విషయంలో వాట్సాప్ గ్రూపులలో ప్రచారం అయితున్నటువంటి తప్పుడు ప్రచారాలను కొండా అభిమానులుగా మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. వరంగల్ జిల్లా టైగర్ కొండా మురళన్న మరియు సురేఖమ్మ అంటేనే పేదోడి గుండె చప్పుడు తెలిసినవారు. ఆపదలో అన్నా అంటే నేనున్నాను అని ఆదుకొనే మనస్తత్వం మన కొండా మురళన్నది. ఇటీవలే ఇందిరమ్మ ఇళ్లుల శాంక్షన్ విషయంలో కొందరు దళారులు ఉన్నారన్న విషయం గ్రహించిన మురళన్న తన స్టైల్లో మాస్ వార్నింగ్ ఇచ్చి పేదోడికి చెందాల్సిన ఇళ్లుల విషయంలో ఎలాంటి దళారులను నమ్మవద్దని, తన వద్ద డబ్బులు వసూళ్లు చేసిన అందరి వివరాలు ఉన్నాయి, వెంటనే తిరిగి ఇచ్చేయాలని తెలపగా గుట్టు చప్పుడు కాకుండా తిరిగి ఇచ్చిన వారూ ఉన్నారు, అలానే బహిరంగంగా తిరిగి ఇచ్చిన వారూ ఉన్నారు. అలాంటి నిబద్ధత కలిగిన మన కొండా దంపతుల నాయకత్వంలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయి అంటే హాస్యాస్పదంగా ఉంది. కనీస అవగాహన లేకుండా కోట్లలో వసూళ్లు జరిగాయని ఊహాగానాలతో రాసిన వెక్కిరి రాతలు చూస్తేనే అర్థమవుతుంది వారికి ఎలాంటి విషయ పరిజ్ఞానం లేదని. కనీసం లక్షలు కూడా సంపాదించుకోలేని ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల యజమానులు



కోట్లల్లో డబ్బులు ఖర్చుపెట్టి ఏజెన్సీలు దక్కించుకున్నారనే విషయం ఏ పరంగా సాధ్యం అని ఈ రాతలు రాసిన వాడికి ఎలా అర్థమయ్యేలా చెప్పాలి? గత ప్రభుత్వంలో కొన్ని ఏజెన్సీలకు పట్టం కట్టినట్టుగా పదుల సంఖ్యలో శాఖలు, వందల వేల సంఖ్యలో ఉద్యోగాలు అప్పజెప్పి నిరుద్యోగుల జీవితాల్లో నిప్పులు చిమ్మారు. అలాంటి ఆనాటి నాయకులే ఈరోజు ఇలా వెక్కిరి రాతలు రాయించి నిబద్ధత కలిగిన ప్రభుత్వానికి మరియు అధికారులకు మచ్చ తెచ్చే ప్రయత్నం చేస్తూ మానసిక ఉల్లాసం పొందుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంతో కాలంగా పాతుకుపోయినటువంటి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు అన్నిటిని కాన్సిల్ చేస్తూ కొత్త వారికి అవకాశం కల్పిస్తే పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు మరియు జీతాల చెల్లింపు జరుగుతుందని నిరుద్యోగులు బలంగా వాదిస్తున్నారు. మన ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఎంతో పారదర్శకంగా చేపట్టినటువంటి ఈ ప్రక్రియపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్నటువంటి చిల్లర ప్రచారాలను మేము తిప్పి కొడుతూ మరోసారి ఇలాంటి చిల్లర విఫల ప్రయత్నాలు మానుకొమ్మని హెచ్చరిస్తున్నాము.

మీ.. సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు

# సంస్థ పారదర్శకంగా సేవలు అందించాలి

**జమీా కేంద్రాలకు శాశ్వత భవనాలు.**

**టెండర్లలో పారదర్శకత కోసం 5 కమిటీలు.**

**హిమోఫిలియా బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.**

**హిమోఫిలియా బాధితులకు ఉచితంగా మందులు అందించాలి.**

**అన్ని స్థాయిల ఆసుపత్రులకు ప్రామాణిక ఎక్విప్మెంట్ జాబితా.**

**మందుల సరఫరా వ్యవస్థ బలోపేతానికి అదనంగా జఖ=జు ఏరియా లో మరో 4 కొత్త జమీా కేంద్రాలు.**

**సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం .**





రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాలభివృద్ధి సంస్థ (౧+మీా×ణజ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ (జమీా) ల పనితీరుపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ (జమీా) కేంద్రాలకు 15 శాశ్వత భవనాల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ టీజీఎంసిడీసీ అధికారులను ఆదేశించారు. సంస్థ ద్వారా కొనుగోలు చేస్తున్న మందులు, సర్జికల్స్, రీజెంట్స్, ఎక్విప్మెంట్స్ కొనుగోలు చేస్తున్న టెండర్లను పారదర్శకంగా ఉండేలా విధివిధానాలను రూపొందించాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. టెండర్లలో పారదర్శకతను మరింత పెంచేందుకు ప్రస్తుతం ఉన్న 2 కమిటీలకు అదనంగా మరో 3 కమిటీలను కొత్తగా ఏర్పాటు చేసి, మొత్తం 5 కమిటీలను నియమించాలని మంత్రి ఆదేశించారు. సంస్థలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారులను తక్షణమే బదిలీ చేయాలని మంత్రి సంస్థ వీణ గౌరవ్ ఉప్పల్ గారిని ఆదేశించారు. డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (ణవీజు), తెలంగాణ వైద్య విధాన పరిషత్ (౧ఎవ్రూ) ఆస్పత్రులలో ౧+మీా×ణజ ద్వారా కొనుగోలు చేస్తున్న మందులు, ఎక్విప్మెంట్స్, సివిల్ వర్క్స లను రెగ్యులర్ గా పర్యవేక్షించడానికి తక్షణమే నోడల్ ఆఫీసర్స్ ను నియమించాలని మంత్రి ఆదేశించారు. ౧+మీా×ణజ లో టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తున్న మందులు, ఎక్విప్మెంట్, సర్జికల్, రీజెంట్స్ లను నెలవారీగా, విధిగా సమీక్షించుకోవాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. అన్ని స్థాయిల ఆసుపత్రులకు (ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు) అవసరమైన ఎక్విప్మెంట్ కు సంబంధించి ఒక ప్రామాణిక జాబితా (ఘ్ఖఅఝతీఁ జునబఆజూఎవత్ ాఅర్) ను తయారు చేసి, నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీని వలన అన్ని స్థాయిల ఆసుపత్రులలో ఏకరూపత ఉంటుందన్నారు మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ .మందుల సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు, జఖ=జు ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న 2 జమీా కేంద్రాలకు అదనంగా మరో 4 కొత్త జమీా కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు .ఈ సమీక్షలో హిమోఫిలియా బాధితులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. హిమోఫిలియా బాధితులకు నెల వారిగా అవసరమైన మందులను ఉచితంగా అందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ మందులను జనరల్ ఆసుపత్రుల (++౧) ద్వారా బాధితులకు అందుబాటులో ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. హిమోఫిలియా - ూ రోగులకు ఉపయోగించే జుఎఆఎఅఓబఝఎ మందులను ప్రస్తుతం ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ హాస్పిటల్ లో అందుబాటులో ఉందని మంత్రి కి కార్పొరేషన్ అధికారులు వివరించారు. అదనంగా ఖమ్మం, వరంగల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు అధికారులు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ౧+మీా×ణజ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ ఉప్పల్, కార్పొరేషన్ అధికారులు జుణ ఇంచార్జి వెంకటేశ్వర్లు,సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# చిరుమర్తి లింగయ్య వ్యాఖ్యలను పార్టీలకు అతీతంగా ఖండించిన ఊట్కూరు గ్రామస్తులు



హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన వ్యాఖ్యలను ఊట్కూరు గ్రామస్తులు పార్టీలకు అతీతంగా తీవ్రంగా ఖండించారు. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన గ్రామస్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు స్పందించారు. వేముల వీరేశంపై చేసిన ఆరోపణలు నిరాధారమని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి ఏం అవసరం వచ్చిన సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. చరిత్ర, వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని చిరుమర్తి లింగయ్యకు సవాల్ విసిరారు. చిన్ననాటి నుంచే వేముల వీరేశం ఉద్యమాల్లో పాల్గొని క్రియాశీలక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేశారు ఎవరో ఇచ్చిన తప్పుడు సమాచారంతో వ్యాఖ్యలు చేయడం బాధాకరమని విమర్శించారు. దిగజారుడు రాజకీయాలకు స్వస్తి చెప్పాలని హెచ్చరించారు. వేముల వీరేశం ఉద్యమకారుడు కాకపోతే అప్పటి ముఖ్యమంత్రి ఖజ= ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. నకిరేకల్ సభలో మళ్లీ గెలిపిస్తే మంత్రిని చేస్తానని ఖజ= ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వేముల వీరేశం తమ గ్రామంలో పుట్టి ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వకారణమని గ్రామస్తులు తెలిపారు. తమ నాయకుడిపై తప్పుడు ప్రచారం చేస్తే సహించబోమని హెచ్చరించారు.







ఆమె జీవితం ప్రజా సేవకే అంకితం.
కోదాడ ప్రగతి ప్రధాత ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు????
కేతిరెడ్డి శకుంతల రెడ్డి
వర్క్ ప్రెసిడెంట్
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా సేవాదళ్



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోశ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# అద్దెలకు అందని భాగ్యనగరం



గ్లోబల్ సిటీ హైదరాబాద్ ఇక సామాన్యులకు అందనంత ఎత్తుకి ఎదిగిపోతోంది. హైదరాబాద్‌లో భూముల ధరలు ప్రాంతాన్ని బట్టి చదరపు గజానికి రూ. 20,000 నుంచి ప్రారంభమై, అత్యంత ఖరీదైన ప్రాంతాలలో రూ. 3.5 లక్షల వరకు పలుకుతున్నాయి. ప్రభుత్వం కూడా ఇటీవల భూముల మార్కెట్ విలువను సవరించడంతో ధరలు మరింత పెరిగాయి. భాగ్యనగరంలో సామాన్య, మధ్య తరగతి వర్గాలకు ఇళ్లు కొనడమే కాదు.. కనీసం అద్దెకు దొరకడమూ గగనంగా మారింది. నగరంలో ఏటా అద్దెలు భారీగా పెంచటమే ఇందుకు కారణం. సాధారణంగా వేసవి సెలవుల్లో ఇళ్లు ఎక్కువగా ఖాళీ అవుతుంటాయి. జూన్‌లో భర్తీ అవుతాయి. ఉద్యోగుల బదిలీలు, పిల్లలు కొత్త విద్యాసంస్థల్లో చేరడం, జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చేవారు అద్దె ఇళ్ల కోసం వెతుకుతున్నారు. భారీ అద్దెలు భరించలేక శివార్లలో ఉంటున్నారు. శివార్లనుంచి నగరానికి రావడం కష్టమయినా.. ఆర్థిక భారం వారిని రాజీపడేలా చేస్తోందని చెప్పవచ్చు. హైదరాబాద్‌లో కొన్ని ప్రాంతాల్లో అద్దెలు భరించడం సామాన్యులకు సాధ్యం కాదు. ఐటి కారిడార్, ఉపాధి అవకాశాలు ఉన్నచోట అద్దెలు అధికం. మణికొండలోని కొన్ని ప్రాంతాల్లో 3 బిహెచ్‌కె అద్దె రూ. 40- 50 వేల మధ్య ఉంది. 2 బిహెచ్‌కెకు రూ. 25-30 వేల వరకు చెబుతున్నారు. వీకర్ సెక్షన్ ప్రాంతానికి వెళ్తే రూ. 18- 20 వేల వరకు ఉన్నాయి. బాచుపల్లిలో కొత్త ప్లాట్లలో 2 బిహెచ్‌కె అద్దె రూ. 20 వేల వరకు ఉంది. కిస్మత్‌పూర్‌లో రూ. 25 వేలు చెబుతున్నారు. కెపిహెచ్‌బిలో పాత ఫ్లాట్లలో రూ.20 -25 వేల వరకు అద్దెలు ఉన్నాయి. ఐటి కారిడార్‌లోని మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, తెల్లాపూర్, నల్లగండ్ల, గండిపేట ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీల్లో 2 బిహెచ్‌కె రూ.40-50వేల వరకు చెబుతున్నారు. 3 బిహెచ్‌కెకు రూ.60- 80 వేలు. విల్లాలకు రూ. 1-2 లక్షలు చెల్లిస్తున్నవారున్నారు. మెయింటెనెన్స్ రూ. 2-6 వేల వరకు ఉంటాయి. విద్యుత్తు, నీటి బిల్లులు అదనం. ఇంత అద్దె సామాన్యుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుంది. లక్షల్లో జీతాలు, భార్యాభర్తలు ఉద్యోగాలు చేస్తుంటే అద్దె భరించడం పెద్ద సమస్య కాదు. రూ. 50 వేలలోపు వేతన జీవులు అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు ఫీజులు, ఆరోగ్యం కోసమే సగం జీతమే ఖర్చయిపోతోంది. ఇక ఇంటి అద్దె రూ. 20 వేలు కట్టలేక సింగిల్ బెడ్‌రూం ఇంటికి, శివార్లలో రూ. 10వేల లోపు అద్దెలు ఉండే ఇళ్లకు వెళ్లి సర్దుకుంటున్నారు. ఐటి కారిడార్‌లో పనిచేసే చాలామంది ఉద్యోగులు ఎల్‌బినగర్, హయత్‌నగర్, ఇసిఐఎల్, పటాన్‌చెరు వంటి ప్రాంతాల నుంచి నగరానికి వస్తున్నారు. ట్రాఫిక్ కారణంగా రోజూ రాకపోకలకు 4 గంటల సమయం వృథా అవడం ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని వాపోతున్నారు. హైదరాబాద్‌లో భూముల ధరలు భారీగా పెరిగాయి. ఆకాశాన్ని తాకుతున్న భూముల ధరలతో ఇళ్ల నిర్మాణ వ్యయం పెరిగి ప్రభావం అద్దెలపై పడుతోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. రూ. కోటి లేనిదే సౌకర్యంగా ఉండే ఇల్లు కొనలేం. తాము ఇల్లు కడితే.. అద్దె లోన్ ఇఎంఐకి సరిపోవాలని యజమానులు భావిస్తున్నారు. నగరంలో 65 శాతం కుటుంబాలకు అద్దె ఇళ్లే ఆధారం. భారతదేశంలో అత్యంత ఖరీదైన నగరంగా ముంబై మొదటి స్థానంలో ఉండగా, ఆ తర్వాత ఢిల్లీ నిలుస్తుంది. ఇప్పుడు చెన్నై, బెంగళూరు తర్వాత స్థానానికి హైదరాబాద్ చేరుకుంటోంది. అందుకు నిదర్శనంగా బహిరంగ మార్కెట్లో ఎకరం ధర భారీగా పెరగడమే కారణంగా రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్ రాయదుర్గం ప్రాంతంలోని పాన్ మక్తా ఏరియాలో టిజిఐఐసి నిర్వహించిన ప్రభుత్వ భూముల వేలంలో ఎకరం రూ. 237 కోట్లు పలకడం భారతీయ ఆర్థిక రంగంలోనే ఒక చారిత్రాత్మక ఘట్టంగా చెబుతున్నారు. గతేడాది కోకాపేట, రాయదుర్గంలలో ఎకరం రూ. 151 కోట్లు, రూ. 177 కోట్లు దాటుకుంటూ ఈ సరికొత్త రికార్డు నమోదైంది. హైదరాబాద్‌లో భవనాల ఎత్తుపై, నిర్మించే స్థలంపై ఎలాంటి పరిమితులులేవు. రోడ్డు వెడల్పు, నిబంధనలకు లోబడి ఎంత ఎత్తయినా కట్టుకోవచ్చు. అంటే ఎన్ని అంతస్థులైనా కట్టుకునే వీలుంటుంది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ. ఐటి కారిడార్ ప్రాంతం. ఇక్కడ మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి గ్లోబల్ ఐటీ దిగ్గజాల కార్యాలయాలు ఉన్నాయి. మైండ్ స్పేస్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఔటర్ రింగ్ రోడ్‌లకు ఇది అత్యంత సమీపంలో ఉండడం అడ్వాంటేజ్. అంతర్జాతీయ కంపెనీలు తమ ఆఫీసుల కోసం ఇక్కడే స్థలాన్ని కోరుకుంటాయి. అందుకే దేశీ, అంతర్జాతీయ డెవలపర్లు ఈ ప్రాంతంలో స్థలం కోసం పోటీ పడుతున్నాయి. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది. ఐటి కారిడార్‌లో రేట్లు పెరిగాయి కదా అని, దానికి 20 -30 కిలోమీటర్ల దూరంలో ఉన్న శివారు ప్రాంతాల్లో కూడా భూముల ధరలను కృత్రిమంగా పెంచేస్తున్నారు. దీనివల్ల మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల కల్లగానే మిగిలిపోతుంది. ఎకరం రూ. 237 కోట్లు అనేది హైదరాబాద్ ఒక అంతర్జాతీయ బిజినెస్ హబ్‌గా ఎంత వేగంగా ఎదుగుతోందో చెప్పడానికి బావుంటుంది కానీ సామాన్యులకు మాత్రం కష్టాలను మిగులుస్తుంది. ప్రభుత్వం భూముల ధరలు పెంచితే తెలంగాణ అంతటా భూముల ధరలు భారీగా పెరుగుతాయి. పట్టణాల్లో సామాన్య, మధ్యతరగతి ప్రజలు స్థలం కొనడం లేదా ఇల్లు కట్టుకోవడం అసాధ్యంగా మారుతోంది. అద్దె ఇళ్లలోనే జీవితాన్ని గడపాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రభుత్వమే బహుళ అంతస్తుల భవనాలను తక్కువ ధరకి సామాన్యులకి అందుబాటులో తేవాలని జనం కోరుతున్నారు.

## ఆరోగ్య బీమా సంస్థలపై పాలసీదారుల ఆగ్రహం

**న్యూఢిల్లీ :**

అనారోగ్యం పాలయినప్పుడు అత్యవసర సమయంలో వైద్య బీమా ఉంటే ఎంతో ధీమాగా ఉంటుందని పాలసీలు కొనుగోలు చేసిన వారికి అంతిమంగా నిరాశనే ఎదురవుతోంది. హాస్పిటల్‌లో చేరిన తర్వాత అడ్డగోలు షరతులు పెట్టి.. బీమా వర్తింపునకు సంబంధిత సంస్థలు మోకాలడ్డు వేస్తోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. వైద్య బీమా కంపెనీలపై ఫిర్యాదులు దాదాపు రెట్టింపు కావడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో బీమా ఉత్పత్తులపై ఫిర్యాదులు 45 శాతం పెరిగాయని.. ఇందులో ఎక్కువగా ఆరోగ్య బీమా పాలసీలపైనే ఉన్నాయని 'ఇన్సూరెన్స్ సమాధాన్' తన 2025 రిపోర్ట్‌లో వెల్లడించింది. బీమా రంగంలోని తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఆ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ఫిర్యాదులు దాఖలు చేయడంలో 31 నుండి 40 సంవత్సరాల వయస్సు గల పాలసీదారులు అత్యంత చురుకుగా ఉన్నారు. దేశంలోఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 16 శాతం ఫిర్యాదులు చోటు చేసుకున్నాయి. పాలసీదారులకు తప్పుగా విక్రయించడం, క్లెయిమ్ వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికంలో 684 ఫిర్యాదులు నమోదు కాగా, రెండవ త్రైమాసికంలో 974 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది 45 శాతం పెరుగుదల. వివాదాస్పద క్లెయిమ్‌ల విలువ రూ.83.5 కోట్ల నుండి రూ.119.5 కోట్లకు పెరిగింది. ఇది 43 శాతం కంటే ఎక్కువ పెరగడం ఆందోళనకరం.

### తప్పుగా విక్రయించడం..

తప్పు దారి పట్టించే బీమా ఉత్పత్తుల విక్రయాలపై ఫిర్యాదులు 11.2 శాతం పెరిగాయి. ఇందులో ఆరోగ్య బీమా ఫిర్యాదులు 68 శాతం పెరగ్గా.. జీవన బీమాపై 25.5 శాతం, సాధారణ బీమాపై 6.9 శాతం చొప్పున ఫిర్యాదులు పెరిగాయి. ఎండోమెంట్ పాలసీలు అత్యంత తప్పుగా విక్రయించిన వాటిలో ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలసీదారులను జరిమానాలు, తక్కువ రాబడి, మూలధన క్షీణతకు గురిచేస్తున్నాయని పాలసీదారులు ఫిర్యాదు చేశారు. పాలసీదారులు, ముఖ్యంగా యువ తరాలు, తమ హక్కుల కోసం నిలబడుతున్నారని ఇన్సూరెన్స్ సమాధాన్ సహవ్యవస్థాపకురాలు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శిల్పా అరోరా తెలిపారు. ఏజెంట్లపై అధిక కమిషన్లు, విక్రయ ఒత్తిడి కారణంగా తప్పుదారి పట్టించే విక్రయ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్నారు.



# సెల్ఫ్ డ్రైవింగ్ ఆటో

## స్వయంగతి పేరిట ప్రవేశపెట్టిన ఒమెగా సీకి మొబిలిటీ

**న్యూఢిల్లీ :**

సెల్ఫ్ డ్రైవింగ్‌తో ఎలక్ట్రిక్ ఆటో వచ్చేసింది. దీనిని డ్రైవ్ చేయడానికి ఇక డ్రైవర్లు అవసరం లేదు. ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ ఒమెగా సీకి మొబిలిటీ దేశంలో తొలి సెల్ఫ్-డ్రైవింగ్ ఆటోను పరిచయం చేసింది. 'స్వయంగతి' పేరిట ఈ ఆటోను లాంఛనంగా ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ ప్యాసింజర్ వెర్షన్ ధర రూ.4 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కాగా.. కార్గో వెర్షన్ రూ.4.15 లక్షలకు (ఎక్స్ షోరూమ్) లభించనుంది. ముందస్తు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, డెలివరీలు త్వరలో మొదలవుతాయని కంపెనీ ప్రకటించింది. స్వయంగతి ఆటో.. 10.3 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే గరిష్టంగా 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. అయితే ఈ వాహనానికి అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కంపెనీ ఇంకా వివరాలు వెల్లడించలేదు.

ఇందులో కంపెనీ ఇవి ప్లాట్‌ఫాంతో పాటు ఎఐ ఆధారిత అటానమీ సిస్టమ్ ఉంది. లైడార్ టెక్నాలజీ, జిపిఎస్, 6 కిలోమీటర్ల దూరం వరకు అడ్డంకులను గుర్తించే సెన్సర్లు, మల్టీ సెన్సర్ నావిగేషన్, రిమోట్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డ్రైవర్ లేకుండానే ముందుగానే మ్యాప్ చేసిన మార్గంలో ప్రయాణించగలదు. మొదటి దశ పరీక్షలు విజయవంతం కాగా.. రెండో దశ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని సంస్థ చెప్పింది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో నియంత్రిత కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభం కానున్నాయి. విమానాశ్రయాలు, టెక్ పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, స్మార్ట్ సిటీల్లో స్వయంగతి ఆటోలను ప్రవేశపెట్టే యోచనలో కంపెనీ ఉంది. రాబోయే రెండేళ్లలో 1,500 సెల్ఫ్ డ్రైవింగ్ త్రీ-వీలర్లను ఉత్పత్తి చేయాలని ఒమెగా సీకి ప్రణాళికలు వేసింది. భారత రవాణా రంగంలో స్వయంగతి ఆవిష్కరణ కీలకమైందని కంపెనీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఉదరు నారాంగ్ తెలిపారు. 'ఎఐ, లైడార్, అటానమస్ నావిగేషన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని భారత్‌లోనే అభివృద్ధి చేసి, అందరికీ అందుబాటులో ఉండే ధరలో తీసుకొచ్చాం' అని తెలిపారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోశ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## భారత్ వృద్ధిరేటు అంచనాలు తగ్గింపు

**న్యూఢిల్లీ :**

భారత్ వృద్ధిరేటు అంచనాలను ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిబి) తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఆసియాన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ నివేదిక వెల్లడించింది. ఈ యేడాది ప్రథమార్ధంలో 7.8 శాతం వృద్ధిరేటు నమోదు చేసినా.. ద్వితీయార్ధంలో అదికాస్త తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.మెరుగైన వినియోగం, ప్రభుత్వ వ్యయం కారణంగా 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదైంది. అయితే అమెరికా ప్రభుత్వం విధించిన సుంకాల ప్రభావం ఎగుమతులపైనా పడుతుందని, అందువల్లే ఈ ఆర్థిక సంవత్సరం రెండోభాగంతో పాటు వచ్చే ఏడాదిలోనూ వృద్ధి రేటు తగ్గనుంది. అయితే స్థిరమైన దేశీయ డిమాండ్, సేవారంగ ఎగుమతులు సుంకాల ప్రభావాన్ని కాస్త తగ్గించొచ్చని నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలకు ఎగుమతులు పెరగడం, జిడిపిలో వాటి వాటా తక్కువగా ఉండటం కలిసొస్తుందని తెలిపింది. ఇక, బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు 4.4 శాతం. అయితే అప్పుడు జిఎస్‌టి కోతలను అందులో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ కోతలతో పన్ను ఆదాయం కొంతమేర తగ్గి, ద్రవ్యలోటు పెరిగేందుకు కారణమవుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.



అన్వేషనేత్రం



నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన జంజీరాల మల్లేష్ తీవ్ర ఆరోగ్యంతో హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో క్రిటికల్ కేర్ లో చికిత్స పొందుతున్నాడు
కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని ఈరోజు క్యాంపు కార్యాలయంలో కలిసి పరిస్థితి వివరించారు . మంత్రి కోమటిరెడ్డి వెంటనే స్పందించి 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

# త్వరలో నల్గొండలో లక్ష మందితో భారీ బహిరంగ సభ..మంత్రి కోమటిరెడ్డి




దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా..ఒకే రోజు రూ.13 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా డబుల్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నాం..రూ.10,410 కోట్లతో హైదరాబాద్-విజయవాడ హైవే (6 లేన్స్ం2 సర్వీస్ లేన్స్) విస్తరణ పనులకు ఆగస్టులో టెండర్లు పిలుస్తున్నాం.. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా చౌటుప్పల్,చిట్యాల,నార్కట్‌పల్లి వద్ద యాక్సిడెంట్ స్పాట్ల నివారణకు రూ.375 కోట్లు మంజూరు చేయించాను..వీటితో పాటు ఫ్యూచర్ సిటీ మీదుగా అమరావతి-మచిలీపట్నం-బెంగళూరు,అలాగే మంచిర్యాల-నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేల పనులు వేగవంతం చేశాం..మరో రెండేళ్లలో.. "దేశంలో అత్యుత్తమ రోడ్లు మన తెలంగాణలోనే ఉన్నాయి" అని మనం గర్వంగా కాలర్ ఎగరేసేలా అభివృద్ధి చేసి తీరుతాం..





నల్లగొండ టౌన్:-
నల్గొండలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయం (ఇందిరా భవన్)లో ఈరోజు వివిధ సమస్యలపై రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని ప్రజలు కలిసి వినతి పత్రాలు అందజేశారు.. ప్రజలు వినిపించిన సమస్యలను మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు శ్రద్ధగా విని,సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..



రేపు (18.06.2026) దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి కార్యక్రమాలు:
మార్నింగ్ వాక్ విత్ పీపుల్
ఉదయం 7:00 గంటలకు దేవరకొండ పట్టణంలో మార్నింగ్ వాక్ విత్ పీపుల్‌బి కార్యక్రమంలో భాగంగా 8వ వార్డు మరియు 20వ వార్డులో పర్యటిస్తారు.
అనంతరం పట్టణంలోని "ప్రభుత్వ ఆసుపత్రిలో నగరాభివృద్ధి నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన" చేస్తారు.
ఇట్లు
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం - దేవరకొండ.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ సర్క్యులర్ వెంటనే జారీ చేయాలి

**విద్యాశాఖ అధికారులను కలిసిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నాయకులు**

**సానుకూలంగా స్పందించిన అధికారులు**





**నల్లగొండ,జూన్ 17 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల్లో 75 శాతం నుంచి 100 శాతం వరకు రాయితీ కల్పించేలా తక్షణమే సర్క్యులర్ జారీ చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులను కలిసి జిల్లా కమిటీ తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అమలుకు సంబంధించి ఈ నెల 5న జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతి అందజేశామని తెలిపారు. అయితే సాంకేతిక కారణాల వల్ల సర్క్యులర్ జారీ ఆలస్యమైందని అధికారులు వెల్లడించారని చెప్పారు. ప్రస్తుతం విద్యాసంస్థలు పునఃప్రారంభమైన నేపథ్యంలో పేద, మధ్యతరగతి జర్నలిస్టు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వారికి ఈ రాయితీ ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు.ఇతర జిల్లాల్లో ఇప్పటికే జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ సర్క్యులర్లు జారీ చేసిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన పత్రాలను కూడా సమర్పించినట్లు చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నల్లగొండ జిల్లాలోనూ వెంటనే సర్క్యులర్ జారీ చేసి అర్హులైన కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చాలని కోరినట్లు వివరించారు.వినతిపై స్పందించిన విద్యాశాఖ అధికారులు సమస్యను సానుకూలంగా పరిశీలించి, త్వరలోనే సర్క్యులర్ జారీకి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు కృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ, జిల్లా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి కంచర్ల అంజయ్య, జిల్లా నాయకులు వినోద్ దశరథ్, సూరారపు ప్రసాద్, రమేష్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.







# పాత్రికేయ కుటుంబాలకు అండగా తెలంగాణ మీడియా అకాడమీ



జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో నిర్వహించిన జర్నలిస్టుల సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన 21 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు.
తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి పథకం కింద మొత్తం 21 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేయబడింది. ఇందులో 17 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులు మరియు 4 మంది అనారోగ్యానికి గురైన జర్నలిస్టులు ఉన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వాన ఏర్పడిన ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి పథకం కింద మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.1,00,000 ఏకమొత్తశీ ఆర్థిక సహాయం అందించడంతోపాటు ఐదు సంవత్సరాల పాటు నెలకు రూ.3,000 పెన్షన్, అలాగే కుటుంబంలోని గరిష్టంగా ఇద్దరు పిల్లలకు నెలకు రూ.1,000 చొప్పున ట్యూషన్ ఫీజు, ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం 159 మందికి యిలాంటి ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు.
అనంతరం సభలో పాల్గొన్న వారందరూ తమ మధ్య నేడు లేని పాత్రికేయులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. మరణించిన జర్నలిస్టుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర చిన్న పత్తిరికల అధ్యక్షులు యూసుఫ్ బాబు ప్రధాన కార్యదర్శి అశోక్ జర్నలిస్టులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నరు .




గత పాలకులు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కి, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్న ద్రోహాన్ని ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదు, ఇక ఎన్నటికీ మర్చిపోరు. అధికారాన్ని కోల్పోయినా బీఆర్ఎస్ నాయకత్వానికి, ముఖ్యంగా కేటీఆర్‌కు ఇంకా అహంకారం తగ్గలేదు. ప్రజా తీర్పును గౌరవించకుండా విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం. తెలంగాణ ప్రజలు ఇప్పటికే ఒకసారి గుణపాఠం చెప్పారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ప్రజా తీర్పుతో బీఆర్ఎస్‌ను ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేయడం ఖాయం.
-- హెచ్. ఆర్. మోహన్
అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ








నల్లగొండ జిల్లా :
లి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు తీవ్ర స్థాయిలో మండిపాటు.
లి ఎల్అండ్ టీ సంస్థ మెట్రో రైలు మొదటి దశలోనే నష్టాలు వస్తున్నాయని చేతులెత్తేసిన పరిస్థితిలో, ప్రజల ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం టేకోవర్ చేసుకుంటోందని వ్యాఖ్య.
లి మెట్రో రైలు రెండో దశ పనుల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, అలాంటి సమయంలో ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం సరైంది కాదని ప్రశ్నించారు.
లి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పై అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని చిరుమర్తి లింగయ్యకు హెచ్చరిక.
లి "దమ్ముంటే ఎవరు ఎంటో ప్రజల ముందే నిరూపించుకుందాం" అంటూ పోకల దేవదాసు సవాల్.
లి "వేముల వీరేశం స్వగ్రామానికి వెళ్లి ఆయన వ్యక్తిత్వం తెలుసుకుందాం.. అలాగే చిరుమర్తి లింగయ్య గ్రామానికి వెళ్లి ప్రజలను అడిగి నిజాలు తెలుసుకుందాం" అంటూ వ్యాఖ్యలు.
లి ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని చిరుమర్తి లింగయ్యకు సూచన. ఈ విలేకరుల సమావేశం లో మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత రమేష్, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.





**తొర్రూర్**

చర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోదరుడు అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని, తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు ఆయనను ఆప్యాయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ, "ప్రజాసేవలో నిబద్ధతతో ముందుకు సాగుతూ, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండి మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి చిట్టిమల్ల మహేష్ ఎనమాల శ్రీనివాస్ ఎనమాల రాకేష్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రవీణ్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



తొర్రూరు
ఈటీవీ రిపోర్టర్ పంజాల శ్రీకాంత్ గారి అన్నయ్య కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారి ఆయురారోగ్యాలతో, విద్యా విజ్ఞానాలతో ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు నిర్వహించిన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి గారు, మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి గారు దేవరకొండ శ్రీనివాస్ గారు, చర్లపాలెం గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్ గారు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి నాగిరెడ్డి గారు, ఉపసర్పంచ్ జినుగ రవీందర్ రెడ్డి గారు,, సాబీర్, ధర్మారపు యాకయ్య, సింగర్ రామ్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

తుంగతుర్తి శాసనసభ్యులు గౌ×× శ్రీ మందుల సామేలు
గారి తేది: 18.06.2026 గురువారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.




1. ఉదయం 11:00 గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో కోక్య నాయక్ తండ లో గోగులోతు ఉపేందర్ గారి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొంటారు.
2.మధ్యాహ్నం 12:30 మద్దిరాల మండలం రామచంద్ర పురం గ్రామం లో జ్ఞాన్ సుందర్ గారి తమ్ముడు (అనేపర్తి శ్రీనివాస్ లెట్ ) గారి దశదిన కర్మ కార్యక్రమం పాల్గొటారు
3.మధ్యాహ్నం 03:00 మోత్కూర్ గెస్ట్ హౌస్ లో మోత్కూర్ మండలం గ్రామ సర్పంచ్ లతో మరియు ముఖ్య నాయకులతో మీటింగు లో పాల్గొటారు.
ఇట్టి పర్యటన కార్యక్రమాలకు గ్రామ సర్పంచులు, మండలపార్టీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.



ఎంపీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ గౌరవ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్న నాయకత్వం వర్ధిల్లాలి



కోదాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు, అభివృద్ధి ప్రదాత శ్రీమతి నలమాద. ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి జన్మదిన వేడుకలను కోదాడలోని బాప్టిస్ట్ చర్చి ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది







# ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర భగ్నం

## నల్లగొండలో ఎన్టీఆర్ విగ్రహం దహనం కేసు ఛేదన

### ఇద్దరి అరెస్టు.. కారు, మొబైళ్లు స్వాధీనం

**నల్లగొండ, జూన్ 17 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్లగొండ పట్టణంలో ఇటీవల సంచలనం సృష్టించిన ఎన్టీఆర్ విగ్రహం దహనం ఘటనను జిల్లా పోలీసులు ఛేదించారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి సామాజిక ఉద్రిక్తతలకు దారితీయాలనే ఉద్దేశంతో ఈ ఘటనకు పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జూన్ 6న తెల్లవారుజామున హైదరాబాద్ రోడ్డులోని ఎన్జీ కళాశాల సమీపంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని గుర్తుతెలియని




వ్యక్తులు పెట్రోల్ పోసి తగులబెట్టిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై మున్సిపల్ 48వ వార్డు అధికారి బుజనూరి స్వప్న ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సీసీఎస్, టూ టౌన్ పోలీసుల సంయుక్త బృందాలు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించాయి. అనుమానాస్పద వాహనాల కదలికలు, సాంకేతిక ఆధారాలు, ప్రయాణ వివరాలను విశ్లేషించి నిందితులను గుర్తించాయి. దర్యాప్తులో భాగంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలను లక్ష్యంగా చేసుకుని ధ్వంసం చేయాలనే కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగానే నల్లగొండలోని విగ్రహాన్ని ఎంపిక చేసి ముందుగా పరిస్థితులను పరిశీలించి ప్రణాళిక రూపొందించినట్లు గుర్తించారు. జూన్ 6న ఉదయం 3.45 గంటల సమయంలో నిందితులు బలెనో కారులో నల్లగొండకు చేరుకుని, వెంట తెచ్చుకున్న రెండు పాత బెడ్‌షీట్లను విగ్రహంపై కప్పి, లీటర్ పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పరారైనట్లు దర్యాప్తులో తేలింది. ఈ ఘటన ద్వారా ప్రజల్లో ఆగ్రహం రేకెత్తించి శాంతిభద్రతలకు భంగం కలిగించాలనే ఉద్దేశం ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో హైదరాబాద్‌లోని చైతన్యపురానికి చెందిన ప్రైవేట్ లెక్చరర్ పాలకురి అశోక్‌కుమార్ గౌడ్ (45), రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి ఎలుకంటి ప్రణీత్ (23)లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఘటనలో వినియోగించిన బలెనో కారు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. డిజిటల్ ఆధారాల పరిశీలన కొనసాగుతోందని పోలీసులు తెలిపారు: విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే కుట్రలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఇటువంటి ఘటనలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కేసును వేగంగా ఛేదించి నిందితులను అరెస్టు చేసిన డీఎస్పీ కె. శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ ఎస్. రాఘవరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు డి. చంద్రశేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి తదితర అధికారులను ఎస్పీ అభినందించారు.



నకిరేకల్ నియోజకవర్గం :-
కట్టంగూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ ఱ సీడ్స్ షాపును ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..








ఈరోజు అనగా 17/06/2026 రోజున తొర్రూర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస ఆర్థోపెడిక్స్ జనరల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ నవత శ్రీనివాస్ దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు ఈ కార్యక్రమంలో నాయకులు (మాజీ సర్పంచ్) చాపల బాపు రెడ్డి గారు, గుండాల నరసయ్య గారు, సోమేశ్వరరావు గారు, కాందాడి అచ్చిరెడ్డి గారు, గంజి విజయపాల్ రెడ్డి గారు,గంజి దేవేందర్ రెడ్డి గారు మరియు పులిసేరి సూరయ్య గారు తదితరులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# విద్యను సంరక్షించండి మీ భవిష్యత్తును కాపాడుకోండి




దేశవ్యాప్త విద్యార్థి ఉద్యమంలో భాగస్వాములుకండి..
మొదటి సదస్సు : కోటా మహా ర్యాలీ
తేదీ: 17 జూన్, 2026
వేదిక: శ్రీరామ్ రంగ్ మంచ్, దసరా మైదానం కోటా
తదుపరి షెడ్యూల్
అలహాబాద్ :10 జూలై, 2026
.పాట్నా :11 జూలై, 2026
ఢిల్లీ : 14 జూలై, 2026..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



నకిరేకల్:
అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేతపల్లి మండలం, గుడివాడ గ్రామానికి చెందిన కుమ్మరికుంట్ల శివ గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (రాజా) ద్వారా మంజూరైన రూ.1 లక్ష 50 వేల చెక్కును కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.



**నకిరేకల్:**

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గంలోని పలువురి కుటుంబ వేడుకల్లో పాల్గొన్నారు.నకిరేకల్ పట్టణానికి చెందిన తండు నాగరాజు గారి కుమార్తె నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని దీవించారు.అదేవిధంగా నకిరేకల్ మండలం మంగళ్‌పల్లి గ్రామ సర్పంచ్ గాదరి జయమ్మ, రాఘవులు గారి కుమారుడి వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# కాంగ్రెస్ పార్టీ భవనానికి భూమి కేటాయింపు హర్షణీయం

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యకులు నాగరాజ్ గౌడ్

**కామారెడ్డి**



బీబీపేట్,జూన్;17 జిల్లా కాంగ్రెస్ పార్టీ భవనానికి జిల్లా కేంద్రంలో భూమి కేటాయించడం పట్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శాశ్వత చిరునామాగా ప్రజల సమస్యలను తీర్చే దిశగా జిల్లాలో భవన నిర్మాణానికి భూమి కేటాయింపుతో చారిత్రాత్మక అడుగు పడిందని ఆయన అన్నారు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం ఒక ఎకరం కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు జిల్లాలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ,ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, లక్ష్మీకాంతరావులు సహకరించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి అవసరమయ్యే భూమి సాధించిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ కృషి గర్వకారణమన్నారు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి సొంత కార్యాలయం లేకపోవడంతో భవన నిర్మాణానికి భూమి కేటాయించిన ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.




సమాజ సేవలో మీ అంకితభావం, నాయకత్వం, సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయి. బుసిరెడ్డి ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో మీరు అందిస్తున్న విశిష్ట సేవలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి...సేవా దృక్పథంతో, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ సమాజ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న మీలాంటి నాయకులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాము.బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు...ఈ జన్మదిన సందర్భంగా మీరు ఆయురారోగ్యాలతో, ఆనందంతో, విజయాలతో నిండి, మరెన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.
జన్మదిన శుభాకాంక్షలతో...??????????
మీ రమావత్ దినేష్ నాయక్



ఈరోజు న్యూఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) జాతీయ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజేంద్ర పాల్ గౌతమ్ గారిని ఢిల్లీ రమేష్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సామాజిక న్యాయం, ఎస్సీ వర్గాల సంక్షేమం మరియు పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు.



సూర్యాపేట నియోజకవర్గం
సూర్యాపేట పట్టణంలోని కృష్ణా నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన్‌హావీ లోన్ కన్సల్టెన్సీ ని ప్రారంభించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, ముఖ్య అతిధులుగా హాజరైన డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య గారు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది గారు



సూర్యాపేట నియోజకవర్గం
సూర్యాపేట పట్టణంలోని సీతారామ కన్వెన్షన్ హాల్ లో అనంతుల మధుసూదన్ రెడ్డి- నవనిత గార్ల కుమారుని వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఏలిమినేటి అభినయ్ నాయుడు, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, పట్టణ ×చీఖజ అధ్యక్షుడు వల్దాసు శ్రీను(రెబల్), జిల్లా కాంగ్రెస్ నాయకులు పడిదల రవి,చెంచల నిఖిల్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఆసుపత్రిపై ఎమ్మెల్యే బాలు నాయక్ ఆకస్మిక తనిఖీ

**నల్లగొండ, జూన్ 17 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం రోగులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యతపై వారినే నేరుగా అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు, ఇతర సదుపాయాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించే పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం







అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతతో పాటు సేవల ప్రమాణాలను నిరంతరం మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. తనిఖీ సందర్భంగా వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



# కేన్ రిటైర్మెంట్‌పై కోహ్లీ ఎమోషనల్ పోస్ట్

న్యూజిలాండ్ దిగ్గజ బ్యాటర్ కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో, టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. అండర్-19 రోజుల నుంచి తమ మధ్య ఉన్న ప్రత్యర్థిత్వం కాలక్రమేణా గొప్ప స్నేహంగా ఎలా మారిందో కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంపై ఇద్దరూ పంచుకున్న ఆలోచనలు ఎప్పటికీ ప్రత్యేక జ్ఞాపకాలుగా ఉంటాయని పేర్కొన్నాడు. నీ జీవితం ఇప్పుడే మొదలైంది మిత్రమా అంటూ కేన్‌కు శుభాకాంక్షలు తెలిపాడు. ప్రపంచ క్రికెట్‌లో ఫ్యాబ్-4లో ఒకడిగా పేరు పొందిన న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఓ పక్క ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లీష్ గడ్డపై పర్యటనలో ఉన్న కేన్.. అనూహ్యంగా ఆటకు వీడ్కోలు పలికాడు. రెండో టెస్టు ప్రారంభానికి ముందు అతడు ఈ నిర్ణయం తీసుకున్నాడు. దీంతో క్రికెట్ ప్రపంచాన్ని ఒక్కసారిగా ఆశ్చర్యపరిచాడు. అయితే ఈ నిర్ణయంపై టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్పందించాడు. రిటైర్మెంట్ ప్రకటన తర్వాత కేన్ విలియమ్సన్‌కు శుభాకాంక్షలు చెబుతూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టాడు. అతడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు. "ప్రత్యర్థులుగా ప్రారంభమైన మన ప్రయాణం.. కాలక్రమేణా స్నేహంగా మారింది. ఎన్నో ఏళ్లుగా నీ ఆటను చూస్తూ.. నీతో పోటీ పడటం గొప్ప అనుభవంగా భావిస్తున్నా. అంతకంటే ఎక్కువగా క్రికెట్‌తో పాటు వ్యక్తిగత జీవితంపై మనం పంచుకున్న ఆలోచనలు విలువైనవిగా అనిపిస్తాయి. మనమిద్దరం కలిసి మాట్లాడుకున్న క్షణాలు నాకు ప్రత్యేక జ్ఞాపకంగా నిలుస్తాయి. నీ జీవితంలో అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. క్రికెట్ కోసం నీ సర్వస్వాన్ని ధారపోశావు. ఇప్పుడు ఆ విజయాలను ఆస్వాదించే సమయం వచ్చింది. నీ జీవితం ఇప్పుడే మొదలైంది మిత్రమా" అని విరాట్ కోహ్లీ సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. కాగా విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్ మధ్య చక్కటి అనుబంధం ఉంది. అండర్-19 ప్రపంచకప్‌లో వీరిద్దరూ ఒకేసారి వారి వారి అంతర్జాతీయ జట్ల తరఫున ఆడారు. పోటీపడి మరీ పరుగులు సాధించారు. క్లాస్ ఆటతో ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఏర్పరచుకున్న వీరిద్దరూ.. ఫ్యాబ్ 4లో ఆస్ట్రేలియా స్టార్ స్టీవ్ స్మిత్, ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్‌తో పాటు చోటు సాధించారు. అయితే వీరిలో అందరికంటే ముందే కేన్ విలియమ్సన్.. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కేన్ విలియమ్సన్ తన కెరీర్‌లో 110 టెస్టులాడి 9,515 పరుగులు, 175 వన్డేల్లో 7,256 పరుగులు, 93 టీ20ల్లో 2,575 పరుగులు పరుగులు చేశాడు. 40 టెస్టులు, 91 వన్డేలు, 75 టీ20ల్లో న్యూజిలాండ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు.







# వైభవ్ సూర్యవంశీ అద్భుత బాలుడు

పీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అందరినీ తనవైపు తిప్పుకున్నాడు. ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. అత్యధిక సిక్సర్లు కూడా బాదాడు. త్వరలోనే టీమిండియా తరఫున అరంగేట్రం కూడా చేయనున్నాడు. ప్రస్తుతం అతడి పేరు దేశంలో మార్మోగుతుంది. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ వైభవ్ సూర్యవంశీపై సంచలన కామెంట్స్ చేశాడు. సూర్యవంశీ కెరీర్ ముగిసే సమయానికి ఆ ఇద్దరి రికార్డులను బద్దలు కొడతాడంటూ కామెంట్స్ చేశాడు. దక్షిణాఫ్రికా టీ20 లీగ్ ( సీజన్ 5 ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్టెయిన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దక్షిణాఫ్రికాలో వైభవ్ సూర్యవంశీ స్థాయిని అందుకోగల యువ ఆటగాళ్లు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించగా, స్టెయిన్ చాలా స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "వైభవ్ సూర్యవంశీ ఒక ప్రత్యేకమైన కేటగిరీ.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# 80 ఏళ్ల వయసులోనూ అమితాబ్ సరికొత్త రికార్డు

వయసు కేవలం ఓ సంఖ్య మాత్రమే.. పనిపై ఆసక్తి ఉంటే అలుపనేదే రాదని మరోసారి నిరూపించారు బాలీవుడ్ దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్. ఎనభై ఏళ్లు దాటినా కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోని ఎనర్జీతో ఒకేరోజు ఏకంగా 12 లఘు చిత్రాల షూటింగ్ పూర్తిచేసి అందరినీ అవాక్కయ్యేలా చేశారు. ఈ విషయాన్ని ఆయన తన బ్లాగ్ పోస్ట్‌లో వెల్లడించారు. 'పని అంటే పనే.. ఈ రోజు 12 లఘు చిత్రాల షూటింగ్, 2 స్టిల్ షూట్‌లు పూర్తయ్యాయి. ఆ పనులన్నీ సాగుతూనే ఉంటాయి. కానీ, మీతో ఈ విషయాలు పంచుకోవడం ఆగదు' అని ఆయన బ్లాగ్‌లో రాసుకొచ్చారు. 'శ్రద్ధగా అధ్యయనం చేయడం.. పరిస్థితులకు రాజీ పడకపోవడం.. ఏసీ గదుల్లో సౌకర్యవంతమైన దుస్తులు ధరించినప్పటికీ పనిపై అంకితభావం తగ్గకపోవడం' అనే క్యాప్షన్స్‌తో బ్లాగ్‌లో ఆయన ఫొటోలు పంచుకున్నారు. పరిస్థితులు మారుతున్నప్పటికీ నేర్చుకోవడం కొనసాగించాలని, ఎప్పుడూ రాజీ పడకూడదని అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ షూటింగ్‌లో అమితాబ్ బిజీగా ఉన్నారు.



# ఓటిటిలోకి వచ్చిన దృశ్యం-3

మలయాళ చిత్ర పరిశ్రమలో సూపర్ స్టార్ మోహన్ లాల్, సంచలన దర్శకుడు జీతూ జోసెఫ్ కాంబినేషన్‌లో వచ్చిన 'దృశ్యం' సిరీస్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే వచ్చిన రెండు భాగాలు దేశవ్యాప్తంగా సంచలన విజయం సాధించగా.. ఇటీవల విడుదలైన మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ 'దృశ్యం 3' కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. అయితే థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్, విడుదలైన నెలలోపే ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో భారీ ధరకు కైవసం చేసుకుంది.

తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూన్ 18 నుంచి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే మలయాళంలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం, తెలుగు బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ప్రస్తుతానికి ఈ సినిమా కేవలం మలయాళం భాషలోనే స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. తెలుగుతో పాటు ఇతర దక్షిణాది భాషల డబ్బింగ్ వెర్షన్ల విడుదలపై ఓటీటీ సంస్థ నుంచి ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# మలయాళ క్రైమ్ థ్రిల్లర్ ధృడం

మలయాళంలో మంచి విజయాన్ని అందుకున్న 'దృఢం' ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. జియో హాట్‌స్టార్ వేదికగా తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతున్నది. విజయ్ (షేన్ నిగమ్) శిక్షణ అనంతరం తొలిసారి కుజినీలం పోలీస్‌స్టేషన్‌కు ఎస్సైగా వెళ్తాడు. ఆ ఊరు, ఆ ప్రాంతం శాంతిభద్రతలకు నెలవు. చాలా ప్రశాంతమైన వాతావరణం. స్టేషన్‌కు వెళ్లిన తర్వాత అందులో పనిచేస్తున్న పోలీసులందరూ ఎంతో స్నేహంగా ఉంటారు. డ్యూటీల విషయంలో ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తుంటారు. ఎస్సైగా విజయ్ బాధ్యతలు తీసుకున్న రెండు రోజులకే ఊరి చివరన గుర్తుపట్టలేని స్థితిలో శవం బయటపడుతుంది. కేసు నమోదు చేసి, విచారణ మొదలుపెట్టిన మరుసటి రోజే స్థానిక ఫైనాన్స్ కంపెనీలో దోపిడీ జరుగుతుంది. 120 సవర్ల బంగారం, రూ.50లక్షల నగదు దోచేస్తారు. ప్రశాంతమైన ఊళ్లో ఇలా జరుగుతున్నాయేంటి? అనుకునేలోపే డ్యామ్ దగ్గర మరో శవం బయటపడుతుంది. దీంతో ఆ ఏరియా గురించి వార్తల్లో చర్చనీయాంశమవుతుంది. ఈ కేసులను పరిష్కరించాలని ఎస్సై విజయ్‌పై ఉన్నతాధి కారులు ఒత్తిడి తెస్తారు. ఎటు వెళ్లినా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో విజయ్ తలపట్టుకుని కూర్చొంటాడు. వారం రోజుల్లో కేసు పరిష్కరించకపోతే, ఆ బాధ్యతలు వేరొకరికి అప్పగిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరిస్తారు. మరి ఆ శవాలు ఎవరివి? వాళ్లను ఎవరైనా హత్య చేశారా? ఫైనాన్స్ కంపెనీలో దోపిడీ చేసిందెవరు? తదితర విషయాలను విజయ్ ఎలా కనిపెట్టాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లు ఏంటి? అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ప్రేక్షకులను కుర్చీ అంచున కూర్చోబెట్టి, అలరించడంలో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌లు ఎప్పుడూ ముందుంటాయి. అయితే, ఆ కథ.. విచారణ జరిగే తీరును తెరపై ఎలా ప్రజెంట్ చేశారన్న దానిపైనే మూవీ విజయం ఆధారపడి ఉంటుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434